1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 159 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 159 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 25 April 2025 PAGES : 8 PRICE : 3/-

## ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తాం..

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 24)

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం లో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు."పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.



## భారత్ చర్యలను కాపీ కొట్టిన పాక్.. వీసాల రద్దు, వాఘా బోర్డర్ మూసివేత

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 24)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న ద్వైపాక్షిక చర్యలపై పాక్ స్పందించింది. ఈ అంశంపై భద్రతా వ్యవహారాలపై ఏర్పాటైన ఆ దేశ అత్యున్నత కమిటీ కొన్ని గంటల పాటు సమావేశమైంది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు మంత్రులు, త్రివిధ దళాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. దాదాపు భారత్ తీసుకున్న చర్యలనే దాదాపు ఆ దేశం కాపీ కొట్టింది. సార్క్ వీసా మినహాయింపు పథకం ద్వారా తమ



దేశంలో పర్యటిస్తున్న భారత జాతీయులకు అనుమతులతో పాటు, ఇతర వీసాలను సైతం పాక్ రద్దు చేసింది. ప్రధాని మోదీ నేతృత్వంలో నిన్న జరిగిన అత్యున్నత సమావేశంలో భారత్ సైతం ఇదే నిర్ణయం తీసుకుంది. పాక్‌లోని హైకమిషన్ కార్యాలయంలోని భారత దౌత్య సిబ్బందిని 30కి తగ్గించింది. అంతకుముందు భారత్ కూడా ఇదే చర్యలను ప్రకటించింది. నిన్నటి సమావేశంలో అటారీ బోర్డర్‌ను మూసివేయాలని భారత్ నిర్ణయించగా.. పాకిస్థాన్ సైతం వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పాటు పాక్ గగన తలంంలోకి భారత్‌కు చెందిన విమానాలు గానీ, భారతీయ సంస్థలు నడుపుతున్న విమానాలు గానీ ప్రయాణించకుండా ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది. సౌదీ పర్యటన ముగించుకున్న అనంతరం ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న విమానం పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మరో మార్గంలో ప్రయాణించింది. ఈ నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. భారత్‌తో వాణిజ్యాన్ని తెగదెంపులు చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని అమలును భారత్ తక్షణమే నిలిపివేయడాన్ని పాక్ ఖండించింది. 24 కోట్ల పాకిస్థాన్ పౌరులకు సంబంధించిన అంశంగా పేర్కొంది. సింధు జల ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఉద్దేశించిన నీటిని మళ్లించడానికి లేదా ఆపడానికి జరిగే ప్రయత్నాన్ని యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పేర్కొంది. అటువంటి చర్యలను తిప్పికొడతామంటూ సమావేశం అనంతరం పాక్ వెల్లడించింది.

## పహల్గామ్ ఉగ్రదాడి అత్యంత హేయం

పహల్గామ్ ఘటనపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర మనో వేదనకు గురయ్యారన్న నాగబాబు
హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో
జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన
ఘటనకు కారకులను కఠినంగా శిక్షించి
బలమైన పాఠం చెప్పాలి
మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 24)

జమ్మూకశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు కె. నాగబాబు స్పష్టం చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ, మృతులకు సంతాపం తెలియజేయాలన్న పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పిలుపు మేరకు బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో నాగబాబు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైన చర్య అని అన్నారు. ఈ ఘటన పట్ల పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. ఈ ఘటనకు కారకులను కఠినంగా శిక్షించి, బలమైన గుణపాఠం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల వేదన కలచివేస్తోందని, మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి ఎ.వి.రత్నం, తెలంగాణ నాయకులు సాగర్ ఆర్. కె. నాయుడు, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, రాధారం రాజలింగం, దామోదర్ రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



## భారత పర్యటన ముగించుకుని అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్

నాలుగు రోజుల పాటు భారత్ లో పర్యటించిన అమెరికా ఉపాధ్యక్షుడు
ప్రధాని మోదీతో చర్చలు
భారత్ లోని చారిత్రక ప్రదేశాల సందర్శన

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 24)

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారత పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఇవాళ ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి మిగతా 2లో

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 24)

పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన మిగతా 2లో





## అరేబియా సముద్రంలో అలజడి.. భారత్ విజయవంతంగా సీస్కిమ్మింగ్ పరీక్ష..

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 24)

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది.సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం) ను వినియోగించారు. మిగతా 2లో

## ప్రధాని మోదీని అమరావతికి ఆహ్వానించనున్న చంద్రబాబు దంపతులు!

మే2న అమరావతి పనుల పునఃప్రారంభం
మోదీ పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఏపీ ప్రభుత్వం
అమరావతిలో భారీ ఏర్పాట్లు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 24)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (ఏప్రిల్ 25) దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చంద్రబాబు వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా ఢిల్లీ వెళ్లనున్నారు.చంద్రబాబు దంపతులు రేపు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు మోదీతో సమావేశం అవుతారు. మే 2వ తేదీన రాజధాని అమరావతిలో చేపట్టనున్న కార్యక్రమానికి ప్రధానిని అధికారికంగా ఆహ్వానించడమే ఈ భేటీ ప్రధాన అజెండాగా తెలుస్తోంది. మిగతా 2లో



## ప్రధాని మోదీ పర్యటనపై మంత్రి నారాయణ సమీక్ష

మే 2న అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని
ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ, అధికారులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 24)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఇక్కడ పర్యటించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్రువీకరించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సభా వేదిక ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మిగతా 2లో



## నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే పనిచేస్తోంది... పహల్గామ్ దాడి కేంద్రం వైఫల్యమే

పహల్గామ్ లో ఉగ్రదాడి
తీవ్రంగా స్పందించిన షర్మిల
కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతంలో భద్రతా లోపం ఎందుకు తలెత్తిందని ఆగ్రహం
మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 24)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యమేనని ఆమె ఆరోపించారు. ఈ దాడికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మిగతా 2లో



## మొదటి పేజీ తరువాయి

## భారత పర్యటన ముగించుకుని అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్

జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు తిరుగు పయనమయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. వాన్స్ వెంట భార్య ఉష వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఇటీవల ప్రధాని మోదీతో భేటీ అనంతరం... వాన్స్ కుటుంబం సోమవారం (ఏప్రిల్ 21) రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకుంది. మరుసటి రోజు, మంగళవారం (ఏప్రిల్ 22) నాడు వారు చారిత్రక అంబర్ కోటను సందర్శించారు. అనంతరం జైపూర్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జేడీ వాన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు.బుధవారం (ఏప్రిల్ 23) నాడు వాన్స్ కుటుంబం ఆగ్రా నగరాన్ని సందర్శించింది. అక్కడ వారు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజ్ మహల్ అందాలను తిలకించారు. ఆగ్రా పర్యటన అనంతరం వారు తిరిగి జైపూర్ చేరుకున్నారు.జేడీ వాన్స్ తన భారత పర్యటనను సోమవారం (ఏప్రిల్ 21) ఢిల్లీలో ప్రారంభించారు. తొలుత వారు ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాలుగు రోజుల పర్యటన అనంతరం వారు జైపూర్ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

**ప్రాధాన్యత కోల్పోయిన వాన్స్ పర్యటన!**

ఓవైపు, విశిష్ట అతిథి జేడీ వాన్స్ పర్యటన కొనసాగుతున్న తరుణంలోనే జమ్మూకశ్మీర్ లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దాంతో, ఆయన పర్యటన గురించి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపలేకపోయారు. భారత కేంద్ర ప్రభుత్వం కూడా వాన్స్ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం తప్పించి, ఇంకెలాంటి ప్రాముఖ్యతను ఇవ్వలేకపోయింది.

సాధారణ పరిస్థితుల్లో అయితే, జేడీ వాన్స్ భారత పర్యటన మీడియాలో ప్రముఖంగా కనిపించేది. కేంద్ర ప్రభుత్వం దృష్టి అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతమై ఉండేది. ఉగ్రదాడి నేపథ్యంలో మీడియా దృష్టి అంతా అటువైపు మళ్లడంతో, జేడీ వాన్స్ పర్యటన వివరాలు కొన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశాకే చాలామందికి తెలిసింది.

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.

**కీలక దేశాల దౌత్యవేత్తలతో భేటీ..** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (%ఖజూజు%) చైనా, కెనడాతో సహా20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## ప్రధాని మోదీ పర్యటనపై మంత్రి నారాయణ సమీక్ష

మాట్లాడుతూ, ప్రధాని పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రధాని పర్యటన కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రధాని కాన్వాయ్ సాఫీగా సాగేందుకు 8 మార్గాలను గుర్తించామని, సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం 11 ప్రాంతాలను సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో ఇబ్బందులు పడిన అమరావతి రైతులలో కొందరిని (కనీసం ముగ్గురు, నలుగురిని) ప్రధాని సమక్షంలో సన్మానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్నామని, ప్రజల అంగీకారంతోనే పూలింగ్ ఉంటుందని, లేనిపక్షంలో భూసేకరణ గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

## అరేబియా సముద్రంలో అలజడి.. భారత్ విజయవంతంగా సీస్కిమ్మింగ్ పరీక్ష..

**పాక్ క్షిపణి పరీక్షలకు సిద్ధమైన వేళే..**పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ (నోటీస్‌టు ఎయిర్‌మన్) విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది. అదే సమయంలో ఐఎన్ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్-ఎస్ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.

**కర్వార్‌లో విక్రాంత్..**విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అరేబియా సముద్రంలోకి వచ్చింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలు దీనిని ధ్రువీకరించాయి. ప్రస్తుతం కర్ణాటకలో కార్వార్ పోర్టు సమీపంలో ఇది గస్తీ కాస్తోంది. కాకపోతే కొన్ని వారాల ముందే అనుకొన్న ప్రణాళిక ప్రకారమే దీని మోహరింపు జరిగిందని చెబుతున్నా.. పహల్గాం దాడి వేళ ఈ సమాచారం బయటకు రావడం గమనార్హం. ఇప్పటికే దౌత్య విభాగంలో పాక్‌తో సంబంధాలను భారత్ మరింత తగ్గించుకొంది.

## ప్రధాని మోదీని అమరావతికి ఆహ్వానించనున్న చంద్రబాబు దంపతులు!

**అమరావతి పనుల పునఃప్రారంభానికి శ్రీకారం**

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంకల్పించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మే 2వ తేదీన అమరావతిలో నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పనులకు శంకుస్థాపన చేయాల్సిందిగా ప్రధాని మోదీని చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనలో కోరనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు శ్రీకారం చుట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

**భారీ ఏర్పాట్లు.. లక్షలాదిగా జన సమీకరణ**

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతిలో జరగనున్న బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పి. నారాయణ మీడియాకు వెల్లడించారు. సభా స్థలికి ప్రజలు సులభంగా చేరుకునేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 8 రోడ్లను, వాహనాల పార్కింగ్ కోసం 11 విశాలమైన ప్రదేశాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

సభా ప్రాంగణంలో మొత్తం మూడు వేదికలను ఏర్పాటు చేయనున్నామని, ప్రధాన వేదికతో పాటు మరో వేదికపై రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు ఉంటారని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా, హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు సుమారు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని మోదీ రోడ్ షో కూడా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన, ప్రధానితో భేటీ అనంతరం మే 2 నాటి కార్యక్రమంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే పనిచేస్తోంది... పహల్గామ్ దాడి కేంద్రం వైఫల్యమే

విమర్శించారు.దేశంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసుకున్నారని, పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేశారని షర్మిల గుర్తుచేశారు. ఏటా కోట్లాది మంది పర్యాటకులు సందర్శించే కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతంలో భద్రతా లోపం ఎందుకు తలెత్తిందని ఆమె ప్రశ్నించారు. "పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరుపుతుంటే అక్కడ కనీస భద్రతా సిబ్బంది లేకపోవడం దారుణం. ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం" అని షర్మిల పేర్కొన్నారు.ఉగ్రవాదాన్ని నియంత్రించాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వంపై ఉందని, 'చౌకీదార్' అని చెప్పుకునే మోదీ పాలనలో ఇదేనా భద్రత కల్పించే తీరు అని ఆమె నిలదీశారు. ఈ ఘటన స్పష్టంగా నిఘా వైఫల్యమని, దేశ నిఘా వ్యవస్థలు దేశం కోసం కాకుండా, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారిపైనే దృష్టి సారిస్తున్నాయని ఆమె ఆరోపించారు. "దేశ దర్యాప్తు, నిఘా వ్యవస్థలను సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారు. నిఘా వర్గాల బలం అంతా ప్రధాని మోదీ కోసం పనిచేస్తోంది తప్ప, దేశ భద్రత కోసం కాదు" అని షర్మిల విమర్శించారు.ఇంత ఘోరంగా భద్రతా వ్యవస్థలు విఫలమైన ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని షర్మిల అన్నారు. వీరు దేశానికి కాదు, బీజేపీకి చౌకీదార్లని ఆమె వ్యాఖ్యానించారు. దేశ భద్రతను పూర్తిగా గాలికొదిలేశారని, ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ తప్పిదమేనని ఆమె స్పష్టం చేశారు. ఈ దాడిలో ఒక ముస్లిం వ్యక్తి కూడా మరణించారని గుర్తు చేస్తూ, దేశంలోని ముస్లింలందరినీ చెడ్డవారిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. "ఈ దేశంలో మతం పేరుతో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు. అంతర్గతంగా భద్రత కరువైంది. అన్ని మతాలు సమానం అనే భావన లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితులు తీవ్రవాదులకు అవకాశమిచ్చినట్లు అవుతుంది. మోదీ తన సమయాన్ని, శ్రమను దేశ భద్రతపై కేంద్రీకరించి ఉంటే బయటి శక్తులు ఇలా చొరబడే పరిస్థితి ఉండేది కాదు" అని షర్మిల అభిప్రాయపడ్డారు.

## లేబర్ ఆఫీసులో వినతిపత్రం ఇచ్చిన భవన నిర్మాణ కార్మికులు




**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 24)**

కంభం మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు లేబర్ కార్యాలయం వద్ద వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కంభం మండల అధ్యక్షులు బాల్లారపు రోశయ్య, ప్రధాన కార్యదర్శి షేక్. ఖాజావలి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునర్దించాలని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నికలు వాగ్దానం హామీలు అమలు చేయాలని, ప్రభుత్వాలు దారి మళ్లించి వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులను, సంక్షేమ బోర్డుకి జమ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సయ్యద్. కొత్తూరు, ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, సహాయ కార్యదర్శి అవ్వారి వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు షేక్. అన్వర్, లిఫ్ట్ కార్మికులు కేర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాద ఘటన పిరికిపంద చర్య రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)**

పేద కుటుంబం నుంచి ఉన్నతంగా ఎదిగి మంచి వ్యక్తిత్వం గల మధుసూదన్ మృతి చెందడం దురదృష్టకరం. భార్య బిడ్డల కళ్ళముందే ఇలాంటి ఘటన జరగడం వారి ఆవేదన బాధ వర్ణాతీతం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ వ్యాఖ్యానించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కులమత రాజకీయాలు పెట్టి అందరం ఏకమవుదాం. ఉగ్రవాదులను అంతమొందిద్దాం అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దేశ రక్షణ భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న ప్రజలందరూ అండగా నిలబడతామన్నారు. మరో మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్‌ని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. తమ దాయదు దేశమైన పాకిస్తాన్‌ని తుది ముట్టిస్తామని ఆయన అన్నారు.

## క్విస్ కళాశాలలో పోషక్ పక్వాడ్ వారోత్సవాలు

### ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహణ

### పోషకాహారం, ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 24)**



ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పోషక్ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. వారం రోజులపాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు పోషకాహారంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం వారి ఎత్తు, పొడుగు తదితర అంశాలు పరిశీలించి ఎలాంటి ఆహారం తీసుకోవాలి అని న్యూట్రిషనిస్ట్ ద్వారా తెలిపారు. మూడో రోజు క్విస్ తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పోషక్ పక్వాడ్ యాప్ ని డౌన్ లోడ్ చేయించి, దాని ద్వారా ఎలాంటి ఆహారం తీసుకోవచ్చో



తెలుసుకోవచ్చని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తెలియజేశారు. అనంతరం వెంగముక్కపాలెంలోని ప్రజలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఏ ఆహారం తింటే ఆరోగ్యంగా ఉంటారు. తదితర అంశాల్లో విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న కాలంలో పోషకాహారం తినకపోవడం, ఏ ఆహారం తినాలో తెలియక చాలామంది జబ్బుల బారిన పడుతున్నారని, అలాంటి సమయంలో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి చర్య అని విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, శిరీష, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 2025 పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)**




గురువారం పట్టణంలోని సాయి కల్యాణ మండపంలో బిజెపి ఆధ్వర్యంలో వక్ఫ్ అమెండ్‌మెంట్ యాక్ట్ - 2025 జిల్లా స్థాయి అవగాహన సదస్సుకి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముస్లిం మోర్చా అధ్యక్షుడు బాజీ హాజరయ్యారు. వక్ఫ్ బోర్డు అవగాహన సదస్సులో మాట్లాడుతూ జవాబుతారీతనం లేని ఎవరు ఎవరికి జవాబుదారీతనం లేకుండా వక్ఫ్ యొక్క పాలనవ్యవస్థ చాలా బలహీనంగా ఉండిన కారణంగా వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 ప్రవేశపెట్టింది. ఈ చట్టం వలన మహిళలకు, పేద బడుగు, బలహీన వర్గాలకి మేలు జరుగుతుంది. కొంతమంది ముతవల్లిలో అనుభవిస్తూ వారి చేతుల్లో ఈ ఆస్తులు పారిదర్శకత లేకపోవడం వల్ల వారి దగ్గర నుంచి వచ్చిన కొంతమంది ముస్లింల సంఘాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు ద్వారానే ఈ సవరణకి ముందు అడుగు వేశారని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ వర్ఫ్ బోర్డ్ వల్ల భూములు ఆక్రమించుకోవడం యాజమాన్య వివాదాలు, సర్వేల జోక్యం, పెద్ద ఎత్తున వాద్యాలు, మంత్రిత్వ శాఖలో ఫిర్యాదులు, న్యాయస్థానాలకు అప్పీలు, పారదర్శకత జవాబుదారీతనం లేకపోవడం, మరికొన్ని కారణాలవల్ల ఈ వక్ఫ్ సవరణ చేయాల్సి వచ్చింది. వక్ఫ్ బోర్డు ఏ రకమైన పరిశీలన సమతుల్యత లేకుండా ఏకపక్షంగా ఆస్తులను ఆస్తులుగా ప్రకటించవచ్చు. వక్ఫ్ ద్వారా ముస్లిం సమాజాన్ని ఎలా దోచుకుంటున్నారో చెప్పారు. ప్రజా సంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన వక్ఫ్ భారత్లో అన్నిటికన్నా పెద్ద స్కామ్‌గా తయారైందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య మాట్లాడుతూ..ముస్లిం వర్గాల సేవ కొరకు ఉద్దేశించిన వక్ఫ్ భూమి, కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందని అలాగే 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదికా ప్రకారం , భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువలు కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా ఆస్తులు ఉన్నాయని తెలియజేశారు, ప్రపంచ దేశాలలో ముస్లింలు ఉన్న దేశాలు జనాభాలో 10 శాతం మంది మన భారతదేశంలోనే ఉన్నారు కాబట్టి ముస్లింలకి బిజెపి పెద్దపీటం వేయాలని అనుకున్నారు కానీ వారు ఎప్పుడూ బిజెపిని దుష్ప్రచారాలు చేస్తుంటారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సెగ్గాం శ్రీనివాసులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ ద్వారా పేద ముస్లింలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. వక్ఫ్ ఆస్తులు ఈ చట్టం ద్వారా పేద ప్రజలకి అన్యాయం జరుగుతుందని ఈ సవరణ తీసుకొచ్చామని ముస్లింల ఆస్తులు అన్యాయంగా ఎవరు దోచుకోకుండా ఉండడం కోసం చేశారని తెలియజేశారు. అలాగే తదనంతరం జమ్మూ కాశ్మీర్లో హిందువుల పై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు , కార్యకర్తలు ర్యాలీని కొనసాగిస్తూ పాకిస్తాన్ డౌన్ అనే నినాదంతో తమ ఆవేశాన్ని కోపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య ,జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు అమరసింహ,మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జి పీవీ కృష్ణారావు,జిల్లా మైనారిటీ మోర్చా కన్వీనర్ సయ్యద్ మహ్మద్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షాబానా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్ తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# డేగకన్ను



# ఎమ్మెల్యేల పనితీరుపై కొలమానం

## ఇసుక, మద్యం ఆరోపణల పై ఐవిఆర్ఎస్ ద్వారా ఆరా

## అక్రమార్కుల నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 22)**

గడిచిన పది మాసాల్లో ఉమ్మడి ప్రకాశానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రుల తీరుపై పలు రకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో పార్టీ దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే వ్యవహారశైలి పై ప్రజల అభిప్రాయాన్ని, మరో వైపు ప్రజాభిప్రాయం ద్వారా వీరి వివరాలు సేకస్తున్నారు. చంద్రబాబు ఈ సారి గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయన్లోనూ కొత్త మార్పు కనిపిస్తుంది. ఓ వైపు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు, మంత్రుల పని తీరులో తేడాలున్నట్లు తేలితే కొరడా ఝుళిపించనున్నారు. మరో వైపు నియోజకవర్గాల స్థాయిలో ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యం ఆయనలో కనిపిస్తుంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ఎమ్మెల్యేల పనితీరు పై పలు రకాల సర్వేలు చేపట్టారు. రహస్య సర్వేలు నిర్వహించారు.

**గత ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**

ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంలో ప్రధాన కారణాల్లో ఇసుక కొరత ఒకటి. దీన్ని చంద్రబాబు ఎన్నికలకు ముందే గుర్తించారు. అధికారంలోకొచ్చి రాగానే ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే ఇసుక సేకరణ, తరలింపు బాధ్యతల్ని అప్పగించేందుకు బిడ్డింగ్ విధానంలో సంస్థల్ని ఆహ్వానించారు. ఇక్కడ్నుంచి ఇసుక వ్యాపారంలో ఎమ్మెల్యేల పాత్ర మొదలైంది. బిడ్డింగ్లోనే ఎమ్మెల్యేలు తలదూర్చారు. తమకనుకూల సంస్థలకే ఈ బిడ్డింగ్లు దక్కేలా చేశారు. క్షేత్రస్థాయిలోనే టన్నుకు 200 నుంచి 300 వరకు ఎక్కువ వ్యయాన్ని కోట్ చేయించారు. దీంతో పది టన్నుల లారీ పై అదనంగా రూ.3వేల వరకు భారం పడుతోంది. ఈ మొత్తం కొంత మంది ఎమ్మెల్యేల జేబుల్లోకెలుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఓ వైపు ప్రభుత్వం ఉచిత ఇసుక అంటూ ఊదరగొడుతుంటే వినియోగదారులు మాత్రం ఇసుక కోసం భారీ మొత్తాల్ని వెచ్చించక తప్పని పరిస్థితేర్పడింది. ప్రభుత్వమేమో తాము ఉచితంగా ఇసుక ఇస్తుంటే ప్రజల్లో మాత్రం ఉచిత ఇసుక పట్ల వ్యతిరేకత ఎందుకు ప్రబలుతోందన్న దిశగా ప్రభుత్వం ఆరా తీయడం మొదలెట్టింది. ఇతర జిల్లాలతో పోలిస్తే ఇసుక వ్యాపారంలో ఎక్కువ తలదూర్చింది ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యేలేనని తేలింది. దీని పై మరింతగా క్షేత్రస్థాయి అధ్యయనం జరుగుతోంది. మరోవైపు గనుల శాఖ కూడా ఎమ్మెల్యేల అనధికార వసూళ్ళకు సంబంధించి ముఖ్యమంత్రికి రాతపూర్వక నివేదిక సమర్పించినట్లు విశ్వసనీయ సమాచారం.

**పెరిగిన మద్యం దందాలు**

జిల్లాలో ఎక్కువగా పోలీస్ స్టేషన్లలో సెటిల్మెంట్లు ఎక్కువయ్యాయి. మద్యం వ్యాపారంలోనూ ఎమ్మెల్యే పాత్రపై వెల్లువెత్తిన ఆరోపణల పట్ల ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. మద్యం దుకాణాల కేటాయింపును ఓ పద్ధతి ప్రకారం పారదర్శకంగా నిర్వహించారు. అయితే దుకాణాలొచ్చిన లబ్ధిదార్లను కొందరు ఎమ్మెల్యేలు బెదిరించినట్లు విమర్శలున్నాయి. 20 లక్షలు ఇస్తాం.. దుకాణాల్ని తమకప్పగించండంటూ కొందరు ఎమ్మెల్యేలు వీటిని స్వాధీనం చేసుకున్నారు. మరికొందరైతే అర్ధ రూపాయి పెట్టుబడి లేకుండానే దుకాణాల్లో పావలా వాటా తమకివ్వాలని పట్టుబట్టి సాధించుకున్నారు. ఇవన్నీ కూడా మద్యం ధరల్ని అనధికారికంగా పెంచి అమ్మేందుకు దారితీస్తున్నాయి. ఆఖరకు దేవాదాయ శాఖ దుకాణాల లీజుల్లోనూ ఎమ్మెల్యేలు తలదూర్చేశారు. తమకు ముడుపులిచ్చి సంతృప్తిపర్చిన వారికి మాత్రమే దుకాణాలు కొనసాగించాలని అధికారుల పై ఒత్తిళ్ళు తెస్తున్నారు. ఎమ్మెల్యేల తీరు పైనా ర్యాంకుల్ని సిద్ధం చేస్తున్నారు. ఆరోపణల్లో అగ్రభాగాన ఉన్న ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇప్పట్నుంచే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యం పార్టీ అధిష్టానంలో స్పష్టమౌతోంది.

**ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక....**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన పది నెలల్లో పాలకపక్ష ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉందో నేరుగా ఎమ్మెల్యేలకే నివేదించారు. ఇప్పుడు ఆ సర్వే సారాంశం నేతల మధ్య తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎవరి పరిస్థితి ఏమిటన్న దానిపై పరిశీలన చేసుకొని అంతర్మథనం చెందుతున్నారు. ఎవరిపై ప్రజలు ఏ స్థాయిలో సంతృప్తితో ఉన్నారన్నది ఈ సర్వే నివేదిక. దీని పై ఇప్పటికే చర్చ మొదలైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నలుగురు తెలుగుదేశం ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదని సర్వేలో వెల్లడైంది. వీరిని సర్వే జాబితాలో చేర్చారు. 30 శాతం కన్నా తక్కువ మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసిన వారిలో ఈ నలుగురు ఉన్నారు. ఇప్పుడు వీరిదే హాట్ టాపిక్ గా మారింది. పశ్చిమాన ఇద్దరు, తూర్పు ప్రాంతంలో ఇద్దరు ఎమ్మెల్యేలున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. మిగతా ఎమ్మెల్యేలు తరతమ స్థాయిలో ఉన్నారు. మంత్రులు ఇద్దరూ సేఫ్ జోన్లోనే ఉన్నారు. ఎవరన్నది పార్టీలో అందరికీ తెలిసిందే. ఎమ్మెల్యేల పనితీరు పైనే సర్వే నిర్వహించిన నేపథ్యంలో కేవలం వారి పనితీరు ఒక్కటే అసంతృప్తికి కారణంగా చూపలేమని విశ్లేషకులు చెబుతున్నారు.

**ప్రభుత్వ పనితీరును బట్టి....**

ప్రభుత్వ పని తీరును బట్టే ఎమ్మెల్యేల పనితీరు ప్రధానంగా ఉంటుంది. వ్యక్తిగత పోకడలు, ప్రజలకు అందుబాటులో ఉండక పోవడం, ప్రజలు వచ్చినప్పుడు వారికి ఇచ్చే మర్యాద, రిసీవింగ్, పిఏల పనితీరు కూడా ఎమ్మెల్యేల పనితీరుకు దోహదం చేస్తాయి. ప్రధానంగా ఎమ్మెల్యేల పనితీరు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతోనూ ముడిపడి ఉంటుంది. దాన్ని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం పై వచ్చే అసంతృప్తిని ఏదో రకంగా ఎవరిపైనో నెట్టేసే యత్నంగా కనిపిస్తోందన్న చర్చ కూడా లేకపోలేదు. ఇక సహజంగా ఇసుక, రేషన్ బియ్యం, గ్రావెల్, గ్రానైట్ రంగం నుంచి అసంతృప్తి రావడానికి కారణాలుగా ఉన్నాయి. ఇవి అన్ని చోట్లా ఉన్నాయి. ఏదేమైనా ఇప్పుడు పాలకపక్ష నేతల్లో ఎమ్మెల్యేల పనితీరుపై వచ్చిన సర్వే హాట్ టాపిక్ గా మారింది.

# పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి మూలస్తంభం



**జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని**

**ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం 2025**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 24)**

ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో నేషనల్ లోకల్ గవర్నమెంట్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, స్వయం పాలన ద్వారా అభివృద్ధిని సాధించడమే గ్రామ స్వరాజ్ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న

# అశ్రు నయనాల మధ్య మధుసూదన్ అంతిమయాత్ర

**పార్టీలకు అతీతంగా అంతిమయాత్ర పాల్గొన్న వేలాదిమంది ప్రజలు**

**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

**అంత్యక్రియలకు హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు**

**పాడి మోసిన మంత్రులు, ఎమ్మెల్యేలు**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)**

ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన మధుసూదన్ భౌతిక కాయానికి గురువారం కావలి పట్టణంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి, సత్య కుమార్ తోపాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి తోపాటు మరి కొంతమంది శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఆనంద్ జిల్లా ఎస్పీ తోపాటు పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది ప్రజలు ఆయన అంతిమయాత్రలో పాల్గొని తుది వీడ్కోలు అర్పించారు. తొలుత పాత ఊర్లోని ఆయన స్వగ్రామం నుండి బాలకృష్ణ నగర్ స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర జరిగింది. ఈ అంతిమయాత్ర చూచేందుకు కావ లి లోని ప్రజలంతా రోడ్ల వెంబడి ఎర్రటి ఎండలో కూడా మృతి చెందిన మధుసూదనకు ఘనంగా నివాళులర్పించేందుకు రోడ్డు పొడుగునా (తరువాయి 4లో...)

4

# నేను మోనార్క్ ఇదీ పొదిలి ఏపిఎం తీరు

**నూతన కార్యాలయ ప్రారంభానికి ఎమ్మెల్యే సహా**

**ఎవరికీ అందని ఆహ్వానం**

**మీడియాకు సైతం ఆహ్వానం కరువు**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)**

మార్కాపురం నియోజకవర్గంలో అధికారులు పోస్టింగ్‌ల కోసం ఒకటికి పది సార్లు ఎమ్మెల్యేను కలిసేందుకు వీలు చూసుకుని మరి తిరుగుతారు. ఇక పోస్టింగ్ వచ్చిందా ఎమ్మెల్యే అయితే మాకేంటి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అందులో అగ్ర భాగాన వెలుగు ఎపిఎం ఉన్నారని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఒక సారి పోస్టింగ్ వస్తే ఇక మమ్ములను అపేదెవరు అన విధంగా వ్యవహరించడం వారికి పరిపాటిగా మారింది. స్థానిక అధికారులు, ఉన్నతాధికారులకు సైతం సమాచారం ఇవ్వకుండానే తన ఇష్టానుసారంగా పనులు చక్కబెడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రుణాల మంజూరులో సైతం చేతివాటాలు ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మాటలకు ఆయన నిజం చేస్తూ వెలుగు కార్యాలయానికి కేటాయించిన సచివాలయం 3లో గురువారం ఉదయం గుట్టుగా పూజలు నిర్వహించి ఏ ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు, స్థానిక టీడీపీ నేతలకు సైతం కనీస సమాచారం ఇవ్వకుండా ప్రారంభించేశారు. దీని పై అటు కూటమి నేతల్లోనూ, ఇటు పలువురు అధికారుల్లోనూ వెలుగు ఎపిఎం తీరు చర్చనీయాంశమైంది. (తరువాయి 4లో...)



# నేను మోనార్క్ ఇదీ పొదిలి ఏపిఎం తీరు

వివరాల్లోకి వెళితే నగర పంచాయతీ పరిధిలోని మూడో సచివాలయంలోని కొంత భాగాన్ని వెలుగు కార్యాలయానికి ఉన్నతాధికారులు కేటాయించారు.అయితే నేను మోనార్క్ అనే విధంగా ఆయన వ్యవహరించారు. గురువారం ఉదయం ఆయన తన కార్యాలయాన్ని ఓ బెల్టు షాపు మాదిరిగా గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించేశారు. ప్రారంభిస్తే తప్పేమిటనే ప్రశ్న మొదలవ్వవచ్చు. వాస్తవానికి ఓ ప్రభుత్వ కార్యాలయం ప్రారంభ కార్యక్రమం అంటే ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ఎంపిడిఓ, ఎంఆర్ఓ, నగర పంచాయతీ కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాల్సి ఉంది. తమకున్న సమాచారం మేరకు ఏ ఒక్కరికీ ఈ కార్యాలయం ప్రారంభోత్సవ ఆహ్వానం అందినట్లు కనిపించలేదు. వారికి కనీస సమాచారం కూడా ఇవ్వనట్లుంది. ఆహ్వానం అందించినట్లైతే ఒక్కరంటే ఒక్క అధికారి అయినా స్థానిక నాయకులైన, నూతనంగా ప్రభుత్వం చే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అయినా వచ్చే వారు. కానీ ఒక్కరూ రాలేదంటే ఏపిఎం ఈ కార్యక్రమాన్ని ఎంత గుట్టుగా ముగించేశారో అర్థం చేసుకోవచ్చు. మరి జిల్లా అధికారులు ఈ వ్యవహారం పై చర్యలు తీసుకుంటారో లేక సదరు ఏపిఎంకు వత్తాసు పలుకుతారో చూడాలి మరి...!

# పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి మూలస్తంభం





ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా సర్పంచులు నిజమైన మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన సర్పంచులను గుర్తించి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవ పురస్కారాలు, ప్రశంసా పత్రాలను చైర్మన్ నూకసాని బాలాజీ గారు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత , జిల్లా సర్పంచి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రా చారి, ప్రధాన కార్యదర్శి వసంత, జిల్లా కార్యదర్శి రాజమ్మ, కార్యవర్గ సభ్యులు రమేష్, ఇతర నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరగడంతో పాటు, పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక సదస్సు కూడా నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ గారు పంచాయతీరాజ్ చట్టం ద్వారా సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, స్థానిక స్వయం పాలనను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. గ్రామాభివృద్ధి లోకల్ నాయకత్వం ద్వారా సాధ్యమవుతుందని, ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

# అశ్రు నయనాల మధ్య మధుసూదన్ అంతిమయాత్ర











బారులు తీశారు. గురువారం ఉదయం కావలికి ఆయన నివాసానికి చేరుకోవడం తోటి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హైదరాబాదు ప్రైవేట్ కార్యక్రమంలో ఉన్న విషయం తెలుసుకొని కావలికి వచ్చి ఆయన నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**పవన్ చేయి పట్టుకొని విలపించిన మధుసూదన్ తల్లి**

మధుసూదన్ ఇంటికి రావడంతోటే ఆయన తల్లి పద్మావతి బోరున పవన్ కళ్యాణ్ చేతులు పట్టుకొని చూడయ్యా మా కొడుకు పరిస్థితి అని విలపించడంతో పవన్ కళ్యాణ్ ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల మీ కుటుంబానికి సహాయ , సహకారాలు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. నాలుగు గంటలకి బయలుదేరిన అంతిమయాత్ర సుమారు రెండు గంటలు పైగానే స్మశాన వాటికి చేరుకునింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రులు ఘనంగా నివాళులర్పించి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

పాడి మోసిన మంత్రులు, ఎమ్మెల్యే మధుసూదన్ పాడెను రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మోసి దేశభక్తిని చాటుకున్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 24)**

శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి మహోత్సవాలో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ రోజు పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నో యేళ్ల నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగానే స్వామివారికి కళ్యాణం జరిగిన 16వ రోజు పండుగకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పల్నాడు ప్రాంతంలోని మాచర్లలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా కన్నుల పండువగా నిర్వహించే కళ్యాణం, రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి వెంకట గాంధీ సహకరించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి చంటి, గాజుల వెంకట అనంత గణేష్, కొమెర అనంత రాములు, బాబి, సూరే యలమంద, వజ్రం నాయక్, మున్నా రాంబాబు, లక్ష్మణ్, లాలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు

# వైసీపీ నేతలపై అక్రమ కేసులు

**లిక్కర్‌ని ఆదాయ వనరుగా మార్చుకున్నది టిడిపి కాదా**
**లిక్కర్ యాజమాన్యాల నుండి లంచం తీసుకుంటుంది మీరు కాదా**
**లిక్కర్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు, ఎంపీలకు వాటా లేదా**
**జగన్ పాలనలో ప్రభుత్వ ఆధీనంలోనే లిక్కర్ వ్యాపారం**
**వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు ఫైర్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 24)**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను టార్గెట్ చేసి కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తుందని వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యానికి ఆజ్యం పోసింది చంద్రబాబు నాయుడు హయాంలోనే అని పేర్కొన్నారు. నాడు ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపానం నిషేధం పేరుతో ఎన్నికలలో గెలిచిన వెంటనే దానిని అమలు చేసిన వ్యక్తి అన్నారు. అయితే మధ్యలోనే పాలన చేపట్టిన చంద్రబాబు నాయుడు తన ఆరాధ్య మీడియా ద్వారా రాష్ట్రానికి మద్యం ఎంతో అవసరమని విష ప్రచారం చేయించారన్నారు. ప్రచారం చేయించడమే కాకుండా ఎక్కడో ఊరి బయట ఉన్న మద్యం షాపులను నడి ఊర్లలోకి తీసుకువచ్చి, బెల్ట్ షాపుల పేరు తో ప్రతి ఇంటి ముందుకు మధ్యాన్ని తీసుకువచ్చింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. నేడు కొందరు మద్యం తాగి ఎక్కడ పడుకోవాలి కూడా తెలియక రోడ్ల పైన డివైడర్లపై ప్రమాదకర స్థితిలో పడుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో ఉన్న దుకాణాలను మూసేసి, ప్రైవేటు వరకు కట్టబెట్టి, రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న లిక్కర్ అక్రమాలను దాచేయ్యటానికి, తెలుగుదేశం పార్టీ, కూటమిలోని నాయకులు చేతులు లిక్కర్ మాఫియా చేస్తున్న భారీ అవినీతిని దాచిపెట్టడానికి వైయస్సార్సీపి పై బురద చల్లి, దీనిపై పెద్ద ఎత్తున విష ప్రచారం చేసి, తప్పుడు కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇవి చేస్తూనే మరో వైపు దోచుకుంటున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. లిక్కర్ విషయంలో చంద్రబాబు చాలా వ్యవస్థీకృతంగా, హాయ్ ఫ్రెండ్స్ గా అవినీతికి పాల్పడుతూ, మరోవైపు తమ విధానాల్లో అవినీతి లేదని, అంతా కరెక్ట్ గా జరుగుతోందని, తప్పులన్నీ గత ప్రభుత్వమే చేసిందన్న అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నంలో భాగంగా, పెడుతున్నారన్నారు. అదే సమయంలో పైనుంచి కింద దాకా దోచుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్యంత కారణాలు మొత్తం కూటమి నాయకులకు, వారికి సంబంధించిన ముచ్చటకే వచ్చేలా వ్యవహారాన్ని నడిపారన్నారు. ఎవర్ని అప్లికేషన్లు కూడా పెట్టుకోనివ్వకుండా బెదిరించారన్నారు. ప్రైవేట్ దుకాణం నుండి 30% కమిషన్లు తీసుకుంటున్నారు అన్నారు. ఇవ్వని వారిపై ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దుకాణాలన్నిటినీ టిడిపి నాయకుల ఆధీనంలో ఉన్న మాఫియా చేతుల్లోకి తీసుకువచ్చారన్నారు. ఏ బ్రాండ్ అంబానీ, ఎంతకు అమ్మాలి, నిర్ణయాలని లిక్కర్ మాఫియా చేతిలోనే అన్నారు. ప్రతి క్వార్టర్ పై రూ. 10 అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందో చెప్పాలని ప్రశ్నించారు. వీలైనంత మేర లిక్కర్ అమ్మకాలు పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఒకవైపు మద్యం మాఫియాను నడిపిస్తూ, మరోవైపు వందల కోట్ల రూపాయలను తనకు తన పార్టీ నాయకులకు దోచిపెడుతూ ప్రజల దృష్టి తమపై పడకుండా వైయస్సార్సీపి హయాంలోని అత్యంత పారదర్శకంగా తీసుకువచ్చిన లిక్కర్ విధానం పై తప్పుడు కేసులు పెడుతూ, ఆ నీడలో మాఫియాను నడిపిస్తున్నారన్నారు. వైయస్ జగన్ ఎంతో పాదదర్శకతతో మద్యం ను ప్రభుత్వ ఆధీనంలోనే నడిపారు అన్నారు. సమయపాలన పాటించారన్నారు. ప్రజలు మద్యానికి బానిసలు కానివ్వకుండా ధరలు పెంచారన్నారు. టిడిపి గత ఐదేళ్లలో చేసిన అవాస్తవ ఆరోపణలు, అభూత కల్పనలనే గుచ్చి గుచ్చి దర్యాప్తు నివేదికగా ప్రజల్ని తప్పు దారి పట్టించేందుకు బరి తెగించిందని స్పష్టమైనది అన్నారు. దర్యాప్తు పేరుతో సాధించింది శూన్యమని గ్రహించిన సిట్ ఏమి చేయలేక మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి పేరును నివేదికలో ప్రస్తావించటం ద్వారా ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు దుంపా చెంచురెడ్డి, పాలడుగు రాజీవ్, దేవా, వేముల శ్రీకాంత్, పులుసు సురేష్, సయ్యద్ ఖాదర్, తన్నీరు కృష్ణ, షేక్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి




**గత ఏడాది ధరలకు నల్ల బర్లీ పొగాకును**
**ప్రభుత్వ రంగ సంస్థలతో వెంటనే కొనుగోలు చేయించాలి**
**క్వింటాకు రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలి**
**పొగాకు బోర్డు పరిధిలోకి బర్లీ పొగాకును తీసుకు రావాలి**
**బహుళ జాతి సంస్థల ( కార్పొరేట్ సంస్థలు) దోపిడీ నుంచి కాపాడాలి**
**మొదట్లో సాగును ప్రోత్సహించి, ఇప్పుడు అధిక సాగు అని చెప్పటం దుర్మార్గం**
**బర్లీ పొగాకు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి**
**ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారుల పక్షమా, లేక రైతుల పక్షమా తేల్చి చెప్పాలి**
**లేని పక్షంలో మే 5న సీఎం చలో సీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తాం**
**సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 24)**

రాష్ట్రంలో నల్ల బర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నల్ల బర్లీ పొగాకు రైతుల పట్ల వ్యాపారులు దుర్మార్గంగా వ్యవహరించి దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది నల్లబర్లీ పొగాకును సరాసరిన రూ. 15 వేలుకు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది మాత్రం కేవలం రూ. మూడు నుండి నాలుగు వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే అధిక విస్తీర్ణంలో సాగు చేశారని, అంతర్జాతీయంగా బర్లీ పొగాకు డిమాండ్ లేదని మోసపూరిత మాటలను చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక విస్తీర్ణంలో సాగు చేయమన్నది కార్పొరేట్ తొత్తులే కదా అని ప్రశ్నించారు. సమావేశానికి అతిథిగా హాజరైన నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో బర్లీ పొగాకును సాగు చేసింది అది శాతం మంది ఎస్సీ ,ఎస్టీ బడుగు ,బలహీన వర్గాల కౌలు రైతులు అన్నారు. గతేడాది వచ్చిన ధరలను చూసి ఎక్కువ భాగం బలహీన వర్గాల పేదలు( రైతు కూలీలు) వ్యవసాయం రంగంలోకి వచ్చార న్నారు. కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి అధిక విస్తీర్ణంలో, బంగారం తాకట్టు పెట్టి, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేస్తే, నేడు మార్కెటింగ్ సమయంలో అదే కంపెనీ ప్రతినిధులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారనె నెపాన్ని రైతులు పైనే రుద్ది అతి తక్కువ ధరలకే బర్లీ పొగాకును కాజేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరి స్తున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలను రైతులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే బర్లీ పొగాకు గిట్టుబాటు ధరలు వస్తాయని పేర్కొన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ ఈనెల 26 నుండి 30 వరకు జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, జిల్లా మంత్రులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని, ఆ తర్వాత బర్లీ పొగాకు సాగు చేస్తున్న రైతులను కలిసి, మే 5వ తేదీన చలో ముఖ్యమంత్రి కార్యక్రమానికి సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఉపాధ్యక్షుడు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు పంటలు చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే సమయాలలో రైతుల పక్షాన కాకుండా, వ్యాపారుల పక్షాన నిలిచి రైతులను మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేయడంలో కొంతమంది రైతు నాయకులు అని చెప్పుకునే వారు కూడా ఉండటం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యాపారుల పక్షాన నిలుస్తుందో, రైతుల పక్షాన నిలిచి నల్ల బర్లీ పొగాకు గిట్టుబాటు ధర ఇప్పిస్తుందో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమ రెడ్డి మాట్లాడుతూ బర్లీ పొగాకు సాగు రాష్ట్రంలో 9 జిల్లాలో విస్తారంగా సాగు చేస్తున్నారన్నారు. వర్జీనియా పొగాకు కు ధీటుగా బర్లీ సాగు అవుతుందన్నారు. ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు అందజేసే కార్యక్రమంలో, బర్లీ పొగాకు రైతులను కలిసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో రెడ్ స్టార్ విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు, జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కోడూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**వర్జీనియా పొగాకు రైతులకు 'చుండూరి 'పిలుపు**

పొగాకు వ్యాపారుల మోసాలకు గురై తీవ్రమైన నష్టాల బారీ న పడుతున్న వర్జీనియా పొగాకు రైతులు వెంటనే మేల్కొని వస్తే న్యాయపరంగా వారి పక్షాన ఎటువంటి పోరాటానికైనా రైతు సీనియర్ నాయకులు చుంచు శేషయ్య వంటి అనుభవజ్ఞులను కలుపుకొని ముందుకు సాగుతామని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు, రెండు పర్యాయాలు పొగాకు బోర్డు సభ్యులు, అనేక రైతాంగ పోరాటాల సారధి చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుండి మార్కెట్కు వచ్చిన అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులను 20 నుండి 50 శాతం వరకు తక్కువ ధరలకు వ్యాపారులు మోసం చేసి రైతులను దోచుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సులభతర వాణిజ్యం పేరుతో ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గము, కుట్ర పూరితమన్నారు. అయినప్పటికీ వర్జీనియా పొగాకు రైతులలో ఎటువంటి కదలిక లేదన్నారు. పొగాకు వేలం కేంద్రాలలో నాయకులు అని చెప్పుకునే వ్యాపారుల తొత్తులు ఇందుకు కారణం అన్నారు. సమస్యలు వచ్చిన ప్రతిసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోతామని, పొగాకు బోర్డు అధికారులతో చర్చిస్తామని, వ్యాపారులతో మాట్లాడుతామని కల్లబొల్లి మోసపూరిత మాటలు చెప్పి సమస్యను దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వలాభాల కోసం, కమిషన్ కోసం రైతులను నిలువునా మోసం చేస్తున్న బ్రోకర్ రైతు నాయకులను తిప్పి కొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పొగాకు సాగు నియంత్రణ లేకుండా ఉండాలని కోరుకునే వారు స్వప్రయోజనా పరులైన వ్యాపారులు అన్నారు. వారి కోరికలకు అనుగుణంగా రైతు నాయకులను చెప్పుకునే కొందరు వ్యవహరిస్తూ రైతు ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా వర్జీనియా పొగాకు రైతులు మేల్కొని సాగు నియంత్రణలో ఉంటే మాత్రమే తమకు ధరలు లభిస్తాయని గ్రహించి పోరాటానికి సిద్ధమైతే తాము నిజాయితీపరులైన నాయకులను అందరినీ కలుపుకొని పోరాడి గిట్టుబాటు ధరలు సాధిస్తామన్నారు. ఆలస్యమయ్యే కొద్దీ మరింత మోసానికి, తీవ్రమైన నష్టానికి గురవుతారని హెచ్చరించారు.

# విద్యా వ్యవస్థలో సంస్కరణలకు ప్రతిఫలం పది ఫలితాలు

**పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జీవీ అభినందనలు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 24)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి గడిచిన పది నెలల్లో విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణల ప్రతిఫలమే పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈసారి అనేక మంది కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా కఠోర శ్రమ, అంకితభావంతో అత్యధిక మార్కులతో సర్కారు విద్యావ్యవస్థ బలాన్ని చాటి చెప్పారన్నారు. వీరంతా రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం ఈమేరకు అభినందనలు తెలిపారు చీఫ్ విప్ జీవీ. పదో తరగతి పరీక్షల్లో 591 మార్కులు సాధించిన వినుకొండ, విఠంరాజుపల్లె జడ్పీ బాలికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినులు జె. ఖతిజ, విప్పర్ల చాతుర్య, చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థి టి. సాయిరాంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అద్భుతమైన ఫలితాలు సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈపూరు మండలం కొండ్రముట్ల జడ్పీ ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు ఆయన ప్రశంసలు తెలిపారు. పల్నాడు జిల్లా గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 18వ స్థానంలో నిలిచినప్పటికీ, ఈ ఏడాది 11వ స్థానానికి ఎగబాకడం గర్వకారణమన్నారు. ఈ పురోగతి జిల్లా విద్యావ్యవస్థలో జరుగుతున్న సాను కూల మార్పులకు నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంకల్పంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందన్నారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

# పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తే చిరకాల స్వప్నం

**కుటుంబసమేతంగా తిరుమల శ్రీవారి సేవలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 24)**



పోలవరం-బనకచర్ల లింక్ ద్వారా నదుల అనుసంధానాన్ని కళ్లారా చూడాలన్నదే చిరకాల స్వప్నం అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆ దిశగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తిరుమల వేంకటేశ్వరస్వామి అన్ని శక్తిసామర్థ్యాలు, అవకాశాలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం ఈ మేరకు కుటుంబసమేతంగా తిరుమల శ్రీనివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. వీఐపీ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర శ్రేయస్సు కోసం శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన రాజధాని అమరావతి , జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి కావాలని, తద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధానం సాకారమవ్వాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అది జరిగితే పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం మొత్తం కరవుకోరల నుంచి విముక్తి కావాలని తన చిరకాల వాంఛ నెరవేర్చాలని తిరుమల శ్రీవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. ఆ కలియుగ వైకుంఠ నాథుడుని ఎప్పుడు దర్శించుకున్నా ఆధ్యాత్మిక శాంతి, ఉత్సాహం లభిస్తుందన్నారు. కుటుంబం అందరితో కలసి కలసి ఆ దర్శనభాగ్యం లభించడం అత్యంత ఆనందంగా అనిపించిందన్నారు. కూటమి ప్రభు త్వం వచ్చిన దగ్గర్నుంచి తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అందిస్తున్న సేవలు ఎంతోమెరుగైన విషయాన్ని దగ్గరగా చూసినందుకు ఇంకాస్త సంతోషంగా అనిపించదన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజల సంక్షేమం, వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకృషి కొనసాగుతుందని తెలిపారు. జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ దంపతులు, తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

# ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆదేశానుసారంగా డీన్, స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎ భారతి దేవి ఆదేశానుసారంగా కళాశాలలో ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఆఫ్ లా ఎన్విరాన్మెంట్) క్లబ్ , ఎకో క్లబ్ వారు యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి, ఛైర్ పర్సన్ గా కన్వీనర్ డాక్టర్ డి. సుజాత, ఇంగ్లీషు లెక్చరర్ డాక్టర్ వి. ప్రసన్న కుమార్, సిహెచ్ వెంకటేశ్వర్లు లెక్చరర్ ఆఫ్ హిస్టరీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని ప్లకార్డులు ప్రదర్శించారు.







# ఉత్తమ సర్పంచ్‌గా బ్రహ్మారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 24)**

మండలంలోని దొడ్డిచింతల గ్రామ సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి సర్పంచిగా ఎన్నిక కాబడిన నాలుగేళ్ల కాలంలో దొడ్డిచింతల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తీరుస్తున్న సానికొమ్ము బ్రహ్మారెడ్డి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా మండలంలో ఉత్తమ సర్పంచిగా అవార్డు రావడం జరిగింది. గురువారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక చైర్మన్ నూకసాని బాలాజీ,పంచాయతీరాజ్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్రా చారి చేతుల మీదగా సాని కొమ్ము బ్రహ్మారెడ్డికి అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# దోమల నివారణకు ఫాగింగ్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీ పరిధిలో గురువారం దోమల నివారణ చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ వారు, పంచాయతీ వారి ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. గురువారం నుంచి పంచాయితీ మొత్తం అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ తరఫున అల్తాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన అన్నా చెల్లెలు

**పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ**



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 24)**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కంభం పట్టణంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అన్నా చెల్లెలు తమ ప్రతిభను చాటారు. అన్న షేక్.మహమ్మద్ ముస్తఫా 562/600, చెల్లెలు షేక్ నాజియా 545/600 మార్కులు సాధించారు. ఈ అన్నా చెల్లెలకు ఆల్ఫా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రితీష్ నాయర్, పదో తరగతి క్లాస్ టీచర్లు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 24)**

మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మొదటగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, ఈఓపిఆర్డి షేక్ రబ్బాని, ఏపీఓ ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఇంటూరి సౌజన్య



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 24)
కందుకూరు పట్టణం కాకుమానివారిపాలెంకు చెందిన ధూదిపల్లి మధుబాబు ఆహ్వానం మేరకు కుమారుడు షనవ్ సింహ రామ్ పుట్టినరోజు వేడుక మంగళవారం రాత్రి అలా వారి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకలకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)
ఏరో స్పేస్, డిఫెన్స్ పరిశోధన, తయారీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని సతీష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## భీమవరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 24)
మండల పరిధిలోని భీమవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం సర్పంచ్ మేడిద రాజమ్మ అధ్యక్షతనలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ కు నీటి సంఘాల ప్రెసిడెంట్ జాజుల రవి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, గ్రామ నాయకులు గణపతిరాజు చలపతి రావు, మల్లవరపు కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఏ. అంజయ్య, ఎస్.కె. నవీద్, గ్రామస్తులు హాజరయ్యారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలే ఎస్ఐ అనుక్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 24)
స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై అను ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా ఎవరైనా వాహనాలు నడిపినట్లు అయితే కఠిన చర్య తప్పవని, అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ,ఆర్ సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ద్విచక్ర వాహనంపై వచ్చేవారు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేసినట్లయితే తగిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరులో పాక్ జెండాలు దహనం చేసిన బిజెపి నేతలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)
పాకిస్తాన్ ఇస్లామిక్ తీవ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకొని మారణహోమం చేయడం..ఉగ్రవాదుల కాల్పుల పై ఢిల్లీలో పాక్ హై కమిషన్ సంబరాలు చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నెల్లూరులో బిజెపి నేత మిడతల రమేష్. బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాక్ జాతీయ జెండాలను అలంకార్ సెంటర్లో దహనం చేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులు మతం ఎంచుకొని కాల్పులు జరపడం ఇదే తరుణంలో పాక్ సరిహద్దులో యుద్ధ సన్నాహాలు చూస్తుంటే భార త్‌లో హిందువుల పట్ల ద్వేషాన్ని ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నట్లు అర్థమవుతుంది. ఈరోజు గురువారం ఉదయం జరిగిన ఎదురు కాల్పులలో భారత జవాన్ ఒకరు అమరుడయ్యాడు.. క్రికెట్ కోచ్ గంభీర్ను హత మారుస్తామని పాక్ తీవ్రవాద సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు సింధు జలాలు తరలింపుపై నిషేధం. భారత్లో పాక్ సినిమాలు పాక్ సినీ నటులపై నిషేధం,పాక్‌తో క్రికెట్ మ్యాచులు ఆడకూడదని నిర్ణయించడం హర్షించదగిన విషయమన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల

**మానవతా వాదులందరూ ఏకమై పాకును సామాజికంగా బహిష్కరించాలి**
**బిజెపి నేత మిడతల రమేష్**
**ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేయాలి**
**కందికట్ల రాజేశ్వరి**

రాజేశ్వరి మాట్లాడుతూ ఉగ్రవాదం పట్ల పాకిస్తాన్ తన వైఖరి మార్చుకోవడం లేదు. ఉగ్రవాద సంస్థలును పాక్ ప్రభుత్వం పాక్ సైన్యం పెంచి పోషిస్తున్నాయి. పాకిస్తాన్ సైనికులు శిక్షణ ఇచ్చి భారత పైకి దాడులు చేయిస్తున్నారు. .ఉగ్రవాదాన్ని వ్యతిరేకించే ప్రపంచ దేశాలన్నీ ఏకమై పాకిస్తాన్‌ను ప్రపంచ చిత్రపటం నుండి లేకుండా చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలు వృధా కావన్నారు. ఇప్పటికే మోడీ సర్కార్ కఠిన చర్యలు ప్రారంభించింది. సైనిక చర్య తీసుకోనైనా సరే ఎక్కడ దాగున్న పాకు ఉగ్రవాదులను అంతమందించాలని నరేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, నాగలక్ష్మి, అల్లూరు నాగేంద్ర సింగ్, మనో శ్రావ్య, ఏవి సుబ్బయ్య, గంగుల జనార్ధన్, వీర రాఘవులు, శివకుమార్, విజయలక్ష్మి, కావటి శిరీష, సుజన సుబ్బారెడ్డి, సుబ్బారావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.






# దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకే పహెల్గాం ఉగ్రదాడి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 24)
దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు పహల్గాంలో రక్తపాతం సృష్టించాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడిని అత్యంత హేమయమైన చర్యగా పేర్కొన్న ఆయన ఈ దాడి ఆ ప్రాంతంపైనే కాక, మానవత్వంపై, శాంతిపై జరిగిన దుశ్చర్య అన్నారు. పాకిస్థాన్, అక్కడి ఉగ్రవాద మూకల ఇటువంటి చర్యలేవీ ఎన్నటికీ భారతదేశ సంకల్పాన్ని బలహీనపరచలేవన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రదాడిలో నెల్లూరు, విశాఖకు చెందిన ఇద్దరు తెలుగువారు మృతిచెందడం ఎంతో కలచి వేసిందన్నారు. విశాఖ వాసి చంద్రమౌళి, నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూధనరావు ఉగ్రదాడిలో మృతిచెదారని, మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని విధాలా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ తరపున కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి సంఘీభావం తెలిపారన్నారు. ఉగ్రవాదం భారతదేశానికే కాక ప్రపంచం మొత్తానికి పెనుసమస్యగా మారిందని, ఆ శక్తులను కూకటివేళ్లతో పెకలించే దిశగా కేంద్రం తప్పక చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి మతం, సంస్కృతి, జాతీయత ఉండదని... ఆది కేవలం హింస, భయం, విధ్వంసం సృష్టించడానికే పనిచేస్తుంది. అందుకే, దీన్ని మనం అంతా కలిసి అంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా నిలబడాలని, ఉగ్రవాద శక్తులకు తగిన గుణపాఠం తప్పక నేర్పే సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రం, భద్రతా బలగాలు ఈ దాడి వెనక కుట్రను బయటపెట్టి, దోషులను కఠినంగా శిక్షిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 24)
జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పి నాయుడుపాలెం గ్రామ పంచాయతీలోని ఎడబ్ల్యూపీసీ షెడ్ నందు సర్పంచ్ బి కరుణ ప్రియ, మాజీ సర్పంచ్ కే కరుణాకరరెడ్డి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్ర పటానికి పూల మాల సమర్పించి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ కె కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో పి నాయుడుపాలెం, బండ్లమూడి, తొర్రగుడిపాడు గ్రామ సచివాలయం సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు గ్రామ మాజీ సర్పంచ్ కే కరుణాకరరెడ్డి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మ్యూజికల్ చైర్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన పి నాయుడుపాలెం సచివాలయం సిబ్బందికి, ట్యాగ్ ఆఫ్ వార్ నందు విజయం సాధించిన తొర్రగుడిపాడు, బండ్లమూడి గ్రామ సర్పంచ్, సిబందికి కే కరుణాకర్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి శంకర్, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.









# అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్, డైమండ్స్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 24)
బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను సగర్వంగా ప్రకటించింది. ఈ శుభ సందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ, నమ్మకం , శ్రేష్ఠతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25% వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ అండ్అన్, కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25% తగ్గింపు, వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు అందిస్తోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ (షరతులు వర్తిస్తాయి). ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి, ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి, అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10% చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు మరియు బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు. బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర – ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తారు. దీని ద్వారా కస్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుంది. (షరతులు వర్తిస్తాయి). అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ ,డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తనిక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది. భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. దైవత్వం నుండి ప్రేరణ పొంది, నిష్కళంకమైన హస్తకళ ద్వారా జీవం పోసుకున్న ఈ ఆభరణాలు సేకరణలు అద్భుతమైన కొత్త డిజైన్లను అందిస్తున్నాయి, ప్రతి ఆభరణం కాలాతీత సంప్రదాయాలు మరియు ఈ పండుగ కాలం యొక్క సమృద్ధిని ప్రతిబింబిస్తుంది. ఈ పండుగ ఆఫర్ల గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ " శ్రేయస్సు, కొత్త ఆరంభాల శుభదినంగా అక్షయ తృతీయ పర్వదినం, అపారమైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. సాటిలేని విలువ , కాలాతీత డిజైన్లను అందించడం ద్వారా, మలబార్ గోల్డ్ , డైమండ్స్ వద్ద, మా కస్టమర్లకు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నాము. మా కృతజ్ఞతను వ్యక్తపరచడానికి , మా విలువైన కస్టమర్లతో శాశ్వత సంబంధాలను ఏర్పరుచుకోవడానికి ఈ ప్రత్యేకమైన ఆఫర్లు ఒక మార్గం" అన్నారు. సౌభాగ్యాన్ని స్వాగతించడానికి ,కొత్త ఆరంభాలకు శ్రీకారం చుట్టడానికి అక్షయ తృతీయ పర్వదినాన్ని ఒక శుభ సమయంగా అందరూ భావిస్తారు. సానుకూల దృక్పథంతో రూపొందించిన ఆఫర్లు మరియు సౌకర్యవంతమైన బుకింగ్ ఎంపికలతో, ఈ పండుగ సందర్భం యొక్క ప్రాముఖ్యతకు అనుగుణంగా ఉండాలని మలబార్ గోల్డ్ , డైమండ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పండుగ కాలంలో ఆలోచించదగిన, అర్థవంతమైన కొనుగోళ్లు చేయడానికి వినియోగదారులకు వీలు కల్పిస్తుంది.

# మధుసూదన్‌రావు కుటుంబానికి ధైర్యం చెప్పిన జనసేన నాయకులు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)
కావలి వాస్తవ్యులు జనసేన పార్టీకి చెందిన క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఆయనకు అంతిమ ఘన నివాళులు అర్పించేందుకు నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో జనసేన నెల్లూరు జిల్లా జనరల్ సెక్రటరీ కిషోర్ గునుకుల , సుధా మాధవ్, కావలి నాయకులు, వెంకటసుబ్బయ్య, సాయి, చరణ్ తదితరులు వారి నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి , అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వస్తున్నారు. మీ కుటుంబానికి మేము అందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఉగ్రదాడి పిరికిపంద చర్య ఎమ్మెల్యే సోమిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)
కాశ్మీర్‌లో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ భౌతికకాయానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, సత్యకుమార్ యాదవ్ తదితరులతో కలిసి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాళులర్పించారు. కాశ్మీరులో ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. మతం పేరు అడిగి చంపేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ముష్కరుల చర్యల కారణంగా ఇప్పుడు కాశ్మీర్‌లో ఏ మతస్థులు ఆర్థికంగా దెబ్బతినబోతున్నారు. ఉగ్రవాదులు కానీ వారిని ప్రోత్సహించే సంస్థలు, దేశానికి ధైర్యముంటే నేరుగా వస్తే ఎదుర్కొనే సత్తా భారత్ కు ఉందన్నారు. భార్యాబిడ్డలతో విహారానికి వచ్చిన వారిని మతం, దేశం పేరు అడిగి చంపేసే పిరికి వాళ్లను ఎప్పుడూ చూడలేదన్నారు. మతాలకు అతీతంగా ప్రపంచమంతా ఈ ఘటనను ఖండిస్తోందన్నారు. మనుషులను చంపేసి మోదీకి చెప్పుకోండని చెప్పిన ముష్కరులు అసలు మనుషులేనా వారిది మానవజన్మేనా అన్నారు. భారతదేశం జోలికి వచ్చినోళ్లను ప్రధాన నరేంద్రమోదీ ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టరు. పాపాత్ములు ఫలితం అనుభవింక తప్పదన్నారు. కనీసం చనిపోయిన వారికి సానుభూతిని కూడా చెప్పాల్సిన రీతిలో పాకిస్థాన్ చెప్పలేకపోయిందన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సోమిశెట్టి మధుసూదన్, చంద్రమౌళితో పాటు పలువురు ఉగ్రదాడికి బలైపోవడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

# నేటి నుండి నోషనల్ ఖాతాల స్పెషల్ డ్రైవ్

## జాయింట్ కలెక్టర్ కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 24)
జిల్లాలోని 95 వేలకు పైగా ఉన్న నోషనల్ ఖాతాల పరిష్కారానికి ఈనెల 25 నుండి నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ తెలిపారు. గురువారం వారి చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ 1,84,298 సర్వే నంబర్ల లోని 95,060 నోషనల్ ఖాతాలకు సంబంధించి ప్రతిరోజు జిల్లాలోని నాలుగు డివిజన్ల నుంచి రెండేసి మండలాల చొప్పున మొత్తం రోజుకు 8 మండలాలకు సంబంధించిన నేషనల్ ఖాతాలను పరిశీలిస్తామన్నారు. ముఖ్యంగా అసైన్డ్ భూములు, రిజిస్టర్డ్ భూములు, చుక్కల భూములు, పౌతి ( మరణించిన వారి సంబంధించిన) సాదాబైనామా సంబంధించిన నోషనల్ ఖాతాలను పరిశీలించి రెగ్యులరైజ్ చేస్తామన్నారు. ఒక్క సాదాబైనమా భూములను నోషనల్ ఖాతాలోనుండి తప్పించేందుకు ప్రస్తుతం అవకాశం లేదన్నారు. మిగిలిన వాటికి సంబంధించి నోషనల్ ఖాతా సమస్యలను పరిష్కరించే వీలుందన్నారు. అందుకు సంబంధించిన పట్టాదారు వివరాలన్నింటినీ ప్రజా బహుళ్యానికి తెలిసే విధంగా అప్లోడ్ చేస్తున్నామన్నారు. నోషనల్ ఖాతాలను రెగ్యులరైజ్ చేయనందువల్ల ముటేషన్లు, రిజిస్ట్రేషన్లు జరగక పోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులు ఒక్కరుగా వారి సమస్యల పరిష్కారం కోసం తిరగడం కాకుండా ఆయా మండలాల్లోని అన్ని నేషనల్ ఖాతాలను సాధ్య మయినంత వరకు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇందువల్ల దాదాపు 2,37, 000 మంది రైతుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తొలి రోజు పైలట్ ప్రాజెక్టుగా ఎనిమిది మండలాల నేషనల్ ఖాతాలను పరిశీలించి, ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం చూపుతూ, తద్వారా అన్ని మండలాల్లోని నోషనల్ ఖాతాల సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# పొదిలి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంవి రమణ కిషోర్, కార్యదర్శిగా ముల్లా ఖాదరవలి ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)
పొదిలి బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం మధ్యాహ్నం పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సమావేశమై ఎంవి రమణ కిశోర్ ను తిరిగి నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు కార్యదర్శిగా ముల్లా ఖాదరవలిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మాతంగి రాంబాబు, గాలి ముట్టి పెద్దయ్య మహిళా ప్రతినిధిగా పి. జ్ఞాన కుమారి సహాయ కార్యదర్శిగా ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి కోశాధికారిగా షేక్ జిలాని లైబ్రరీన్ గా గాదె సుజాత స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ముల్లా నాయబ్ రసూల్ నూతన బార్ మెంబర్ గా డివి మహేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సమయంలో బార్ సీనియర్ సభ్యులు శ్రీనివాసరావు, ఉడుముల లక్ష్మీరెడ్డి, బి సురేష్ కుమార్, గుద్దేటి సుబ్బారావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 24)
మండలంలోని నల్లగండ్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు పరిశీలించారు. వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు కూలీలకు వారికి ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనులకు వచ్చిన వారికి హాజరు వేయాలని సూచించారు.



# ఎస్‌విఐటి కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంఈఓ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)
విశ్వనాధపురం లోని సబ్ స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌విఐటి కంప్యూటర్ సెంటర్‌ను గురువారం మండల విద్యాశాఖాధికారి మామిళ్లపల్లి శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో అడ్వాన్స్‌డ్ కోర్సులు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ప్రారంభ ఆఫర్‌గా కంప్యూటర్ కోర్సు ఏది అయినా కేవలం రూ.1000 మాత్రమే అని యాజమాన్యం తెలియజేశారన్నారు. అత్యాధునిక పరిజ్ఞానంతో కంప్యూటర్ ఎద్యుకేషన్ నేర్పబడుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. సంస్థ డైరక్టర్స్ బి వెంకటేశ్వరరెడ్డి, రేణుక రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించడమే లక్ష్యంగా తాము సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల్లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంఈఓ ఎం శ్రీనివాసులు ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు సుబ్బారెడ్డి, కుమార్, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొగాకు కనిష్ఠ ధర కిలో రూ.215



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 24)

ఒకటో నెంబర్ వేలం కేంద్రంలో గురువారం కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 పలకగా, కనిష్ట ధర కిలో రూ.215 పలికింది. వేలం కేంద్రానికి 836 బెల్లు కొనుగోలుకు రాగా 671 బెల్లు కొనుగోలు చేశారు. 154 బెల్లు తిరస్కరించారు. వేలం కేంద్రంలో మొత్తం 15 కంపెనీలు పాల్గొన్నాయి.

# తిమ్మారెడ్డిపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 24)

హనుమంతునిపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగా సుబ్బరాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది సమయపాలన పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వ సర్వేలు పూర్తి చేయాలని ఆదేశించారు.

# నగర పంచాయతీ కమిషనర్‌ను సత్కరించిన టీడీపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)

పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె ఎల్ నారాయణరెడ్డిని గురువారం తన కార్యాలయంలో పలువురు టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఏలూరు సొసైటీ ప్రెసిడెంట్ ఉలవా గోపి, తానికొండ వెంకట్రావు, షేక్ ఆర్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో మోషిత కృష్ణశ్రీ స్టేట్ థర్డ్ ర్యాంకు

## అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 24)

బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉప్పులపాడు పాపారావు స్కూలుకు చెందిన వెంకట మోషిత కృష్ణ శ్రీ 596 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంకు కైవసం చేసుకుంది. ఈమె తండ్రి రాము కొండపి తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కొండపి మండలం పెట్లూరు పంచాయతీ సెక్రటరీగా ఉత్తమ సేవలు అందిస్తూ గతంలో మంత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డు అందుకున్నారు. మండలంలో తల్లితండ్రులకు మంచి పేరు ఉండటంతో కొండపి మండల ఎమ్మార్వో మురళి, ఎంపీడీవో రామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు కొండపి మండల ప్రజలు కుటుంబ సభ్యులు, విద్యార్థిని మోషిత కృష్ణ శ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు. చదువులో ఉన్నత శిఖరాలను సాధించాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తూ చిన్నారికి అభినందనలు తెలిపారు.

# పొదిలి పట్టణంలో సుడిగాలి పర్యటన చేసిన కమిషనర్ నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)

పొదిలి పురపాలక సంఘం నూతన కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం తెల్లవారుజామునే ఆయన పొదిలి పట్టణంలోని డ్రైనేజీ, మంచినీటి పరిస్థితులను తెలుసుకునేందుకు స్థానిక అధికారులు, సిబ్బందితో కలిసి సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని బాప్టిస్ట్ పాలెం, చిన్న బస్టాండ్, మెయిన్ రోడ్డు, ఆంజనేయస్వామి గుడి పరిసరాలు (పాతూరు), మెయిన్ రోడ్డు హొటల్స్ పరిసరాలు, బుగ్గచలం ట్యాంకు పరిసరాలు, పొదిలమ్మ నగర్ పరిసరాలలో జరుగుతున్న పారిశుధ్యపు పనులు, వాటర్ సప్లై తదితర పనులను పురపాలక సంఘం అధికారులు, మేస్త్రిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పొదిలి కమిషనర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డస్ట్ బిన్ విధిగా ఉపయోగించాలని, ఇంటి యజమానులను, దుకాణం యజమానులను కోరడం జరిగింది.













# మంచి నీళ్ళు ఇప్పించండి మహాప్రభో నీళ్ళులేక అల్లాడి పోతున్నాం



**అధికారులకు చెప్పాం... ప్రజా ప్రతినిధులకు విన్నవించాం... డ్రమ్ము రూ 40, బబుల్ 15 కొనలేకపోతున్నాం గతంలో ట్యాంకర్లు వచ్చేవి ఇప్పుడు అవికుడా రావడంలా ఆందోళన వ్యక్తం చేసిన మహిళలలు**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 24)

పొదిలి పట్టణంలో కొన్ని ప్రాంతాలలో నీటి సమస్య రోజు రొజుకు పెరిగి పోతుంది, వేసవి పెరగడంతో తాగునీటికి,వాడుక నీటికి తీవ్రంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని పొలేరమ్మగుడి,ఆదామ్ నగర్,శ్రీపతినగర్,రాజీవ్ నగర్ ప్రాంతాల్లో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వాడుకనీరు లేక తాగునీరు రాక డ్రమ్ము రూ.40 లు బబుల్‌కు రూ. 15లు పెట్టికొనవలసిన పరిస్థితి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దృష్టికి, కమీషనర్ దృష్టికి పలు దఫాలు సమస్య చెప్పినా ఎవ్వరు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని మహిళలు కోరుతున్నారు.



# మాజీ సొసైటీ అధ్యక్షుడికి పరామర్శ



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 24)

మాజీ సొసైటీ అధ్యక్షుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ బొక్కిసం ఉపేంద్ర చౌదరి అనారోగ్యంతో చెన్నై వైద్యశాలలో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం కట్టవారిపాలెంలోని ఉపేంద్ర చౌదరి గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య విషయాలపై వివరాలు తెలుసుకొని, భరోసాను కల్పించారు. త్వరగా కోలుకొని పార్టీలో కీలకంగా పని చేయాలని ఉపేంద్రకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, స్టేట్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ రియాజ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు సుల్తాన్, వైస్ ఎంపీపీ కోటరాజు, ఇంటలెక్చువల్ నియోజకవర్గం అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు వసంతరావు, యువజన విభాగం అధ్యక్షుడు గంగాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క కిరణ్, నియోజవర్గ సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, దివి శ్రీనివాసరావు, నాగినేని భాస్కర్ చౌదరి, మసనం వెంకటరావు, రాజీవ్ చౌదరి, పిన్నిక శ్రీనివాసులు, సుల్తాన్, రామయ్య, కోర్నెలు, రామరాజు, బిఎస్ రెడ్డి, శివకృష్ణ, రామరాజు, శ్రీను, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com